శివశంకర్ జయంతి వేడుకలు

మాజీ కేంద్రమంత్రి శివశంకర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న జస్టిస్ ఈశ్వరయ్యగౌడ్

నాంపల్లి కోర్టులు, అగస్టు 9 (నమస్తే తెలంగాణ) : మాజీ కేంద్ర మంత్రి, హైకోర్టు మాజీ న్యాయమూర్తి, హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ వ్యవస్థాపక కార్యదర్శి దివంగత పుంజాల శివశంకర్ 95వ జయంతి వేడుకలు శుక్రవానం సిటీ సివిల్ కోర్టులో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జస్టిస్ ఈశ్వరయ్య గౌడ్ చేతుల మీదుగా సీనియర్ల అడ్వకేట్స్ హాలులో ఆయన చిత్రపటాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి శివశంకర్ తనయుడు డాక్టర్ పుంజాల వినయ్‌కుమార్ విశిష్ట అతిథిగా విచ్చేశారు. సివిల్ కోర్టు ఛీఫ్ జడ్జి రేణుకాయారా, తెలంగాణ ప్రభుత్వ న్యాయ కార్యదర్శి జడ్జి రేండ్ల తిరుపతి, తెలంగాణ బార్ కౌన్సిల్ చైర్మెన్ నరసింహారెడ్డి, సిటీ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాసాచారి, ప్రధాన కార్యదర్శి హర్షవర్ధన్ పాల్గొన్నారు.

కూచిపూడి అరంగేట్రం

రవీంద్రభారతి,ఆగస్టు 9 : నాట్య గురువు సంగీత నాటక అకాడమీ పూర్వ చైర్మన్ దీపికారెడ్డి శిష్యురాలు సంయ కమతం, ఋషి కమతంల కూచిపూడి రంగ ప్రవేశం శుక్రవారం రవీంద్రభారతిలోని మొయినాహాల్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ సీనియర్ నేత కొంపల్ల మాధవీలత, సినీ నటుడు తనికెళ్ల భరణి, హాజరయ్యారు.

అఫ్జల్‌గంజ్‌లో బాలిక కిడ్నాప్

సుల్తాన్‌బజార్,ఆగస్టు 9. అనాథాశ్రమంలో ఉంటున్న బాలిక కిడ్నాప్ అయిన ఘటన అఫ్జల్‌గంజ్ పరిధిలో జరిగింది.ఎస్ఐ జగదీశ్ కథనం ప్రకారం.. ఈ ఏడాది ఫిబ్రవరిలో జీఆర్‌పీ నాంపల్లి రైల్వే పోలీసులు బాలికను కాపాడి కాచిగూడలోని జువైనల్ హోంలో చేర్పించారు. అయితే హోం సభ్యులు ఆ బాలికను ఈ నెల 3వ తేదీన అఫ్జల్‌గంజ్‌లోని ఎస్ఆర్‌డీ హోంలో ఉంచారు. ఈ నెల 7వ తేదిన 9.30కు బాలిక అదృశ్యమైందని తెలిపారు. హోం కోఆర్డినేటర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

లైంగిక హింసపై విచారణ జరిపించాలి

చిక్కడపల్లి,ఆగస్టు 9 ఏడు సంవత్సరాల అంధ బాలిక పై జరిగిన లైంగిక దాడిపై పూర్తి స్థాయి విచారణ జరిపించాలని వక్తలు డిమాండ్ చేశారు. మహిళా ట్రాన్స్ జెండర్ సంఘాల ఐక్య కార్యాచరణ వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మలక్‌పేట్ లోని బి బ్లాక్ లోవున్న అంధబాలికల హాస్టల్‌లో జూన్ 7 తేదీన ఏడు సంవత్సరాల చిన్నారిపై జరిగిన లైంగిక సింహాపై లేకరుల సమావేశం నిర్వహించారు. పీ ఓడబ్ల్యూ వి.సంధ్య తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన స్వచ్ఛదనం-పచ్చదనం

ఇందిరాపార్కులో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

అంబర్‌పేట, ఆగస్టు 9 : అంబర్‌పేట నియోజకవర్గంలో వారం రోజుల పాటు కొనసాగిన 'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. నియోజకవర్గంలోని ఐదు డివిజన్లలో నోడల్ అధికారుల ఆధ్వర్యంలో డీసీ మారుతీ దివాకర్, ఏఎంఓహెచ్ హేమలతల నేతృత్వంలో నిర్వహించారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌తో పాటు ఆయా డివిజన్ల కార్పొరేటర్లు బస్తీలలో తిరుగుతూ రోడ్లపై పేరుకుపోయిన మట్టికుప్పలు, చెత్తా చెదారాన్ని తొలగించారు డీసీ మారుతీ దివాకర్, ఏఎంఓహెచ్ డా.హేమలత, యూసీడీ ప్రాజెక్ట్ డైరెక్టర్ రజిత, ఎంటమాలజీ ఏఈ అంబిక, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కను నాటాలి ..

కళాశాలలో మొక్క నాటుతున్న కార్పొరేటర్ ఉమ

కాచిగూడ : రాబోయే తరాలకు పచ్చదనాన్ని ఇవ్వడానికి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కార్పొరేటర్ ఉమాయాదవ్ అన్నారు. 'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమం ముగింపులో భాగంగా శుక్రవారం కాచిగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కాచిగూడ కార్పొరేటర్, డీసీ మారుతి దివాకర్, ఏఎంహెచ్‌వో హేమలత, యూసీడీ రజిత మొక్కలను నాటి, పంపిణీ చేశారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి..

చిక్కడపల్లి : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. 'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఇందిరాపార్కులో ఎమ్మెల్యే ముఠా గోపాల్, స్థానిక కార్పొరేటర్ రచనశ్రీ, సర్కిల్-15 డీఎంసీ ఖాదర్ మొయినుద్దీన్, బీఆర్ఎస్ నాయకుడు ముఠా జయసింహ, ఇందిరాపార్క్ డైరెక్టర్ వి.శ్రీనివాస్‌రావుతో కలిసి మొక్కలు నాటారు.

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత..

కాచిగూడ : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. 'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమంలో భాగంగా వ్యర్థాలను తొలగించి మొక్కలను నాటారు.

గోల్నాకలో మొక్కలు నాటుతున్న కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్, డీసీ మారుతీదివాకర్



వాలీబాల్ గ్రౌండ్‌లో మొక్కలు నాటుతున్న బీజేపీ ముషీరాబాద్ జాయింట్ కన్వీనర్ ఎం. నవీన్‌గౌడ్, జీహెచ్ఎంసీ ఎస్ఎఫ్ఏ గంగాధర్. - ముషీరాబాద్

ఈస్ట్‌జోన్ అడిషనల్ డీసీపీగా జె.నర్సయ్య

అంబర్‌పేట, ఆగస్టు 9 : ఈస్ట్ జోన్ అడిషనల్ డీసీపీగా జె.నర్సయ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. 1991 బ్యాచ్‌కు చెందిన నర్సయ్య ఎస్సైగా బంజారాహిల్స్, అంబర్‌పేట, గాంధీనగర్, కాచిగూడ తదితర పోలీస్‌స్టేషన్లలో విధులు నిర్వహించారు. ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి లభించిన తరువాత మహబూబ్‌నగర్ జిల్లా ఆత్మకూర్, నగరంలోని పంజాగుట్ట, టప్పాచపుత్ర, ఆసీఫ్‌నగర్, వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేశారు. 2014లో డీఎస్పీగా పదోన్నతి పొంది నగరంలోని సంతోష్‌నగర్, చిక్కడపల్లి, కాచిగూడ, వరంగల్ టౌన్ ఏసీపీగా పని చేశారు. నార్త్ జోన్ స్పెషల్ బ్రాంచ్ ఏసీపీగా విధులు నిర్వర్తించారు. ఇంటలిజెన్స్‌లో ఏసీపీగా పని చేస్తూ పదోన్నతి పై ఈస్ట్‌జోన్ అడిషనల్ డీసీపీగా ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు గట్టి చర్యలు తీసుకుంటానన్నారు. ఈ విషయంలో ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించాలని కోరారు.

పర్యావరణ పరిరక్షణతో మానవ రక్షణ

సమాజంలోని ప్రతి మనిషి పర్యావరణ రక్షణ కోసం తనవంతు కృషి చేయాలని జియాగుడా కార్పొరేటర్ బోయిని దర్శన్ అన్నారు. పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా స్వచ్ఛదనం పేరుతో కార్వాన్‌లోని క్రాంతి భవన్ పరిసర ప్రాంతంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై స్థానికులతో కలిసి మొక్కలు నాటడంతో పాటు పరిసరాల పరిశుభ్రత పై జీహెచ్ఎంసీ సిబ్బందితో కలిసి స్థానికులకు అవగాహన కల్పించారు.

- కార్వాన్, ఆగస్టు 9

ఉచిత వైద్య శిబిరంలో మందులు అందజేస్తున్న బాగ్‌అంబర్‌పేట డివిజన్ కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి

సమస్యల పరిష్కారానికి చర్యలు

పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గోపాల్

చిక్కడపల్లి, ఆగస్టు 9 : ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే ముఠా గోపాల్ తెలిపారు. రాంనగర్ డివిజన్ బాగ్‌లింగంపల్లి అరోరా కాలేజ్ లైన్‌లో రూ. 30 లక్షల వ్యయంతో నూతన డ్రైనేజీ పైప్‌లైన్ పనులను శుక్రవారం ఎమ్మెల్యే ముఠా గోపాల్ కార్పొరేటర్ రవి చారితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతన పైప్‌లైన్ ద్వారా వరద నీటి సమస్యల పరిష్కారం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ, జీహెచ్ఎంసీ డీఈఈ గీత, ఏఈ మురళి తదితరులు పాల్గొన్నారు.

లంగర్‌హౌస్‌లో 'స్వచ్ఛదనం-పచ్చదనం'

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటి పెంచాలని కార్వాన్ నియోజకవర్గం ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. శుక్రవారం కార్వాన్ నియోజకవర్గం లంగర్‌హౌస్ డివిజన్‌లోని హుడా పార్కు, వన్‌మోర్ నగర్ కాలనీలలో జీహెచ్ఎంసీ అధికారులు స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మొక్కలు నాటారు.

- మెహిదీపట్నం, ఆగస్టు 9

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం మాసబ్‌ట్యాంక్‌లోని సైఫాబాద్ సైన్స్ కళాశాల ఆవరణలో నిర్వహించిన వాన్ మహోత్సవం కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతా శోభన్‌రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్, జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్ సీహెచ్‌వో డాక్టర్ ఎన్ సునంద, జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జే లక్ష్మణ్ నాయక్‌లతో కలిసి మొక్కలను నాటారు.

- సుల్తాన్‌బజార్,ఆగస్టు 9

అమ్మవార్ల విగ్రహాల పునఃప్రతిష్ఠా మహోత్సవం

నాగదేవత పూజల్లో పాల్గొన్న గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తదితరులు

సుల్తాన్‌బజార్,ఆగస్టు 9 : ఇమ్లిబన్ పార్కులోని నల్ల పోచమ్మ,శివ సప్త నాగదేవత, రేణుకా ఎల్లమ్మ ఆలయంలో అమ్మవార్ల విగ్రహ పునఃప్రతిష్ఠాపన మహోత్సవం వైభవంగా జరిగింది. గౌలిగూడలోని శివాజీ వంతెన వద్ద ఉన్న ఇమ్లిబన్ పార్కులో అమ్మవార్ల ప్రతిష్ఠాపనతో పాటు మహా కుంకుమాభిషేకాన్ని నిర్వాహకులు సల్లా అశోక్ యాదవ్, వినయ్‌యాదవ్ నేతృత్వంలో నిర్వహించారు. ఈ ఉత్సవాలకు గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ముఖ్య అతిథిగా హాజరై పూజలు నిర్వహించారు.

క్విట్ ఇండియా ఉద్యమంతో బ్రిటిష్ పాలనకు చరమగీతం

ర్యాలీలో పాల్గొన్న డాక్టర్ హర్‌బిందర్‌సింగ్, ప్రమోద్, విజితారెడ్డి, అరుణ్‌కుమార్, విద్యార్థులు

కాచిగూడ, ఆగస్టు 9 : క్విట్ ఇండియా ఉద్యమంతో బ్రిటిష్ పాలనకు చరమగీతం పలికిందని లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ జీఈటీ కోఆర్డినేటర్ 320 బి లయన్ డాక్టర్ సర్దార్ హర్‌బిందర్‌సింగ్ అన్నారు. శుక్రవారం సిటిజన్ కౌన్సిల్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో క్విట్ ఇండియా దినోత్సవాన్ని పురస్కరించుకుని నారాయణగూడలోని మాడపాటి హనుమంతరావు బాలికల పాఠశాల విద్యార్థులు కాచిగూడ నుంచి వైఎంసీఏ వరకు నిర్వహించిన భారీ ర్యాలీలో హర్‌బిందర్ సింగ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. లయన్ గోపీశెట్టి ప్రమోద్, మాడపాటి హనుమంతరావు పాఠశాల ప్రిన్సిపాల్ విజితారెడ్డి, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

క్విట్ ఇండియా డే సందర్భంగా..

ర్యాలీ నిర్వహిస్తున్న వనితా మహా విద్యాలయ ప్రిన్సిపాల్ తదితరులు

అబిడ్స్, ఆగస్టు 9 : క్విట్ ఇండియా ఉద్యమం కీలక ఘట్టం అని ప్రముఖ విద్యావేత్త, సరోజినీ నాయుడు వనితా మహా విద్యాం డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.శోభనదేశీపాండే అన్నారు. శుక్రవారం తెలంగాణ సిటిజన్ కౌన్సిల్, వనితా మహా విద్యాలయ ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విభాగం విద్యార్థినులతో నిర్వహించిన ర్యాలీలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు గద్దగూటి ఎట్టయ్య, టీపీసీసీ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ మర్రి రాజిరెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా మర్రి రాజిరెడ్డికి మహాత్మాగాంధీ శాంతి పురస్కార్ 2024 అవార్డును బహూకరించి సత్కరించారు.

బీసీ కులాలను కేంద్రం.. ఓబీసీ జాబితాలో చేర్చాలి

సుల్తాన్‌బజార్,ఆగస్టు 9 : తెలంగాణ రాష్ట్రంలోని 28 బీసీ కులాలను కేంద్ర ఓబీసీ జాబితాలో చేర్చాలని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈశ్వరప్ప అన్నారు. శుక్రవారం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కలిసి రాష్ట్ర ఓబీసీ సాధన సమితి అధ్యక్షుడు శ్రీనివాస్ తిపిరశెట్టితో కలిసి వినతిపత్రం సమర్పించారు.

హెచ్ఎంపీ అధ్యక్షుడిగా చంద్రశేఖర్

తెలుగు యూనివర్సిటీ, ఆగస్టు 9 : హైదరాబాద్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం శుక్రవారం ఎన్నికైంది. మూడు దశాబ్దాలకు పైగా అనుభవం కలిగిన కె. చంద్రశేఖర్‌ను హెచ్ఎంఏకు 60వ అధ్యక్షులుగా ఎంపికైనారు. ఉపాధ్యక్షుడుగా పి. రాజేంద్రకృష్ణప్రసాద్, కార్యదర్శిగా ఎ.దేవేందర్‌రెడ్డి, కోశాధికారిగా రేణుకాసాగర్, సంయుక్తకార్యదర్శిగా శరత్ చంద్ర మారోజు, సభ్యులుగా సాంబ వందన, రమేశ్ లక్ష్మణన్, జయవంత్‌నాయుడు, వాసుదేవన్, శివరాం టేకూరు నియమితులయ్యారు.

జారిపడి వాచ్‌మెన్ మృతి

కాచిగూడ,ఆగస్టు 9: వాచ్‌మెన్ జారి పడి మృతి చెందాడు. కాచిగూడ ఎస్సై డి.సుభాష్ తెలిపిన ప్రకారం బర్కత్‌పుర లోని సత్యా అపార్ట్‌మెంట్‌లో వాచ్‌మెన్‌గా యా కయ్య పనిచేస్తున్నాడు. ఈ నెల 4వ తేదీన అపార్ట్‌మెంట్ పార్కింగ్‌లో జారిపడడంతో చికిత్స నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. కేసును దర్యాప్తు చేస్తున్నారు.

ప్లాట్‌ఫామ్‌పై వ్యక్తి మృతి

కాచిగూడ,ఆగస్టు 9: ప్లాట్‌ఫామ్‌పై వ్యక్తి మృతి చెందాడు. హెడ్‌కానిస్టేబుల్ చిమ్మానాయక్ తెలిపిన ప్రకారం గుర్తుతెలియని వ్యక్తి(40)శుక్రవారం ఫిట్స్‌వచ్చి కాచిగూడ రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫామ్-1లో మృతి చెంది ఉన్నాడు. రైల్వే పోలీసులు మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మహిళ మృతి

కాచిగూడ,ఆగస్టు 9: కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప వివరాల ప్రకారం.. గుర్తు తెలియని మహిళ(35)ఈ నెల 3వ తేదీన కాచిగూడ రైల్వేస్టేషన్ సమీపంలో పట్టాలు దాటుతుండగా ఎంఎంటీఎస్ రైలు ఢీకొనడంతో తలకు తీవ్ర గాయలయ్యాయి. హెడ్ కానిస్టేబుల్ చిమ్మానాయక్ మహిళను ఉస్మానియాకు తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందింది. కేసును రైల్వే పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి.. పుట్టలో పాలు పోసిన మహిళలు

శ్రావణమాసంలో వచ్చే మొదటి పంచమిని నాగుల పంచమిగా జరుపుకొంటారు. శుక్రవారం అంబర్‌పేట నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో నాగుల పంచమని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు పాముల పుట్టలో పాలు పోసి పూజలు చేశారు. గోల్నాక వీరన్నగుట్టలో గల నాగదేవత విగ్రహాలకు పూజలు నిర్వహించారు. గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్ సీపీఎల్ రోడ్డులో గల నాగదేవత ఆలయంలో పూజలు చేసి పుట్టలో పాలు పోశారు.

- అంబర్‌పేట/ కాచిగూడ, ఆగస్టు 9

నాగుల పంచమిని పురస్కరించుకొని శుక్రవారం ముషీరాబాద్ డివిజన్‌లో అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. మహంకాళి దేవాలయంలోని నాగదేవత ఆలయాకి పెద్ద ఎత్తున మహిళ తరలివచ్చి పూజలు నిర్వహించారు. బీసీ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలు ఎం.కళావతి పూజలు నిర్వహించారు. అదేవిధంగా గంగ పుత్ర కాలనీ నాగదేవత ఎల్లమ్మ దేవాలయం బీఆర్ఎస్ యూవజన నాయకుడు ముఠా జయసింహా పూజలు నిర్వహించారు.

- ముషీరాబాద్, ఆగస్టు 9

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

గిర్కపల్లిలో జరిగిన పూజలలో లంగర్‌హౌస్ నాయకులు జెన్నసుధాకర్,నవీన్ కుమార్.

- మెహిదీపట్నం

అంబర్‌పేట, ఆగస్టు 9 : అంబర్‌పేట బాపూనగర్, ప్రేంనగర్‌కు చెందిన ఎం.శ్రీనివాస్, పి.వరుణ్ లు కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి సౌజన్యంతో సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. వారికి చెక్కులు మంజూరయ్యాయి. శుక్రవారం బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డా.ఎన్.గౌతంరావు వాటిని లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఏడెల్లి అజయ్‌కుమార్, శ్యాంరాజ్, అయోధ్య రాములు, జైకుమార్ పాల్గొన్నారు.

ఎస్టీ రిజర్వేషన్ వర్గీకరణను చేపట్టాలి

చిక్కడపల్లి, ఆగస్టు 9 : రాష్ట్రంలో ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణను ప్రభుత్వం తక్షణమే చేపట్టాలని గిరిజన ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వివేక్‌నాయక్, ప్రధాన కార్యదర్శి సోయం ప్రభాకర్ డిమాండ్ చేశారు. ప్రపంచ ఆదివాసీ హక్కుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం ట్యాంక్ బండ్ పై ఉన్న కొమరం భీమ్ విగ్రహం వద్ద నివాళులర్పించి ప్లకార్డులు ప్రదర్శించారు.

ఫిమేల్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

సుల్తాన్‌బజార్,ఆగస్టు 9 : పీహెచ్ అండ్ ఎంఈ పబ్లిక్ హెల్త్ నర్సెస్ అండ్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ ఫిమేల్ వెల్ఫేర్ అసోసి యేషన్ రాష్ట్ర అధ్యక్షురాలుగా పి. మహల ఎన్నికైయ్యారు. కోఠిలోని సంఘం కార్యాలయంలో నిర్వహించిన రాష్ట్ర కమిటీ సమావేశంలో అసోసియేషన్ నూతన కమిటీ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన కార్య వర్గానికి హెచ్-1 యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కర్నాటి సాయిరెడ్డి నియామక పత్రాలను అందించి అభినందించారు. ఫిమేల్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలిగా పి. మహల, ప్రధాన కార్యదర్శిగా రమాదేవి, కోశాధికారిగా సక్కుబాయి, ఉపాధ్యక్షులుగా వసంతారావు, ప్రమీల, కార్యనిర్వాహణ కార్యదర్శిగా మల్లేశ్వరీ, సంయుక్త కార్యదర్శులుగా జంగమ్మ, భాగ్యలక్ష్మి, ప్రచార కార్యదర్శులుగా ఉమామహేశ్వరి, సరస్వతి తదితరులు ఎన్నికయ్యారు.

తల్లి పాల వారోత్సవాలు

తల్లి పాల వారోత్సవాలలో భాగంగా కార్వాన్ సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడి కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న సీడీపీఓ రేణుక, సూపర్‌వైజర్ హేమలత తదితరులు.

- కార్వాన్

రాజ్యాంగబద్ధంగా నడుచుకోవాలి

చిక్కడపల్లి,ఆగస్టు 9 : ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలు రాజ్యాంగబద్ధంగా నడుచుకోవాలని వక్తలు అన్నారు. ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 'ఆదివాసీ హక్కులు-కార్పొరేటీకరణ సంఘీభావ ఉద్యమాలు' అనే అంశంపై జాతీయ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సుప్రీం కోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆదివాసీలు నైతిక విలువలకు కట్టుబడి వుంటారని అడవులను కాపాడుతున్న వారిపై నిర్బంధం కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసీల నివాసాల నడుమ మిలటరీ క్యాంపులు నెలకొలిపి వారిని చంపేస్తున్నారని తెలిపారు. ఆహ్వాన సంఘం అధ్యక్షుడు మాడభూషి శ్రీధర్, ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ప్రొఫెసర్ డి.నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ముషీరాబాద్, ఆగస్టు 9: ఆజామాబాద్ డివిజన్ పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆజామాబాద్ డివిజన్ ఏడీఈ ఎం.విజయభాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఉదయం 11.3 నుంచి ఒంటి గంట వరకు

అహోబిలమఠం, డీడీ కాలనీ, కోరంటి దవాఖాన, మదర్ డైరీ ఫీడర్ల పరిధిలోని ఏటీఐ, బ్యాక్ కాలనీ, సి-లైన్, హోటల్ మేజ్‌మెంట్ కాలనీ ఫీడర్ల పరిధిలోని అహోబిలమఠం టెంపుల్, కోరంటి దవాఖాన, అంజయ్య క్వాటర్స్, తెలంగాణ యువతి మండలి, బర్కత్‌పుర పెట్రోల్ బంక్, బాలాజీనగర్ నాలా, గణేశ్‌నగర్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ ఉండదు.

మధ్యాహ్నం 1.30 నుంచి 3 గంటల వరకు

ఈసీ కాలనీ ఫీడర్ పరిధిలోని ఆంధ్రబ్యాంక్, ఎస్‌బీహెచ్ కాలనీ, హనుమంతరావు లైన్ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదు.

సాయత్రం 3 నుంచి 4.30 గంటల వరకు

సాయిబాబా టెంపుల్, జామై ఉస్మానియా ఫీడర్ పరిధిలోని యూనియ్ బ్యాక్, సాయిబాబా నగర్, ఈసీ కాలనీ, ఎస్‌బీహెచ్ కాలనీ, జామై ఉస్మానియా, లలితానగర్, అంబర్‌నగర్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదు.

మెహిదీపట్నం పరిధిలో..

మెహిదీపట్నం : ఆసిఫ్‌నగర్ విద్యుత్ సబ్‌డివిజన్ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మెహిదీపట్నం సీబీడీ ఏడీ ఓ ప్రకటనలో తెలిపారు.

ఉదయం 10 నుంచి 11: 30 గంటల వరకు

ఓయూకాలనీ, షేక్‌పేట్, వినోభానగర్, వినాయక నగర్, దత్తాత్రేయనగర్, ద్వారకానగర్, డ్రీమ్ వ్యాలీ, మారుతీనగర్ ప్రాంతాలు

ఉదయం 11: 30 నుంచి ఒంటి గంట వరకు

బంజారా దర్వాజ, అత్తారా సీడీ, గోల్కొండ పోలీస్ స్టేషన్, క్వార్టర్స్, బాలాహిస్సార్, రిసాల బజార్, రేషమ్ బాగ్, కటోరా హౌస్, గెలాక్సీ థియేటర్, ఆడమ్స్ కాలనీ, రాహుల్ కాలనీ, మోహల్లాగంజ్, గోల్కొండ ఏరియా హాస్పిటల్ ప్రాంతాలు

3 నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు

లంగర్‌హౌస్ క్రాస్ రోడ్, పెన్షన్‌పురా, గొల్లబస్తీ, బాగ్దాద్ కాలనీ, అహ్మద్ కాలనీ, కంపెనీ బాగ్, మిలటరీ హాస్పిటల్, ఇందిరానగర్, ఫ్లోర్‌మిల్ ప్రాంతాలలో విద్యుత్ ఉండదు.

హర్ ఘర్ తిరంగా..

రానున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఆగస్టు 10 నుంచి చేపట్టనున్న హర్ ఘర్ తిరంగా సన్నద్ధ కార్యక్రమాలలో భాగంగా కార్వాన్‌లోని సరస్వతి శి